



కామారెడ్డి సభలో ప్రసంగిస్తున్న సీఎం కేసీఆర్

# తెలంగాణ.. అప్పుడెట్లుండే.. ఇప్పుడెట్లైంది..?

## ప్రజలు ఆలోచన చేయాలి.. సర్రైనోళ్లను ఎన్నుకోవాలి



- ఉన్న తెలంగాణను ఊడగొట్టి.. 58 ఏండ్లు గోసపెట్టింది కాంగ్రెస్ పార్టీ కాదా..?
- మళ్లీ ఇప్పడొచ్చి కరెంటు, రైతు బంధు పీకేయ్యాలంటరు
- బీజేపోళ్లు.. మోటార్లకు మీటర్లు పెట్టాలంటరు
- రాజకీయ అస్థిరత తేవాలని కుట్రపన్ని.. 50లక్షల నగదుతో దొరికిన దొంగ రేవంత్
- రాహుల్‌గాంధీకి ఎద్దెరుకనా..? ఎవుసమెరుకనా..?
- భూ యాజమాన్యం మారాలంటే.. రైతు బొటనవేలుతోనే సాధ్యం
- ధరణి ఎత్తేస్తే రైతుబంధు, వడ్ల పైసలు ఎట్ల పడుతయ్
- కాంగ్రెసోళ్ల మాటలు నమ్మి ఆగం కావొద్దు.. దళారీ వ్యవస్థ వస్తది

తొమ్మిదేండ్లలో రాష్ట్రం అన్ని రంగాల్లో అభివృద్ధి.. మరోమారు ఆశీర్వదిస్తే.. బంగారు తునకగా మార్చుకుందాం

**కామారెడ్డి ప్రజా ఆశీర్వాద సభలో సీఎం కేసీఆర్**

''బీజేపీనా యకులేమో మోటార్లకు మీటర్లు పెట్టాలని అంటుంటే.. కాంగ్రెస్ నాయకులేమో కరెంటు వద్దు, రైతు బంధు వద్దుఅం టున్నారు.. వాళ్ల మాటలు నమ్మి తెలంగాణ ప్రజలు ఆగం కావద్దు'' అని సీఎం కేసీఆర్ అన్నారు. గురువారం కామారెడ్డిలోని ర్వహించినప్రజాఆ శీర్వాద సభలో సీఎం కేసీఆర్ పాల్గొనిప్రసంగించారు.' 'తెలంగాణ రాకముందువల సలుపో వుడు.. బతుక పోవుడు. చెట్టుకొకలు..పుట్ట కొకలుఆ గమాగం అయినం. ఇయ్యాళ కాపాడుకోవాలి..ని లబెట్టుకోవాలనిప్రాజెక్టుల ద్వారా చెరువులు,కా ల్వలకునీ ళ్లు ఇచ్చినం. నీళ్లకు ట్యాక్స్ రద్దు చేసినం. పాత బకాయిలుమా ఫీ చేసినం. 24 గంటల ఉచిత కరెంటు ఇస్తున్నం. ఎంత కరెంటు వాడుతున్నవ్.. ఎన్ని మోటార్లుపెడు తున్నవ్ అని అడుగొద్దు..రై తులను ఇబ్బంది పెట్టొద్దనికరె ంటోళ్లకు చెప్పినం. రైతుబంధు ఇస్తున్నాం.. రైతు బీమా ఇస్తున్నాం. ఏ ఊరి పంటను ఆ ఊరిలోనే కొంటున్నాం. రైతాంగాన్నిని లబెట్టుకోవాలి. వ్యవసాయాన్ని స్థిరీకరించాలనేప ద్ధతితోము ందుకుపోతున్నం. మూడుకోట్ల మందికి కంటి పరీక్షలు చేసి.. 80 లక్షల మందికి కంటి అద్దాలు ఇచ్చినం.. ఈ పని చరిత్రలోఏ ప్రభుత్వమైనా చేసిందా..? వైద్య, విద్య, వ్యవసాయం ఏ రంగమైనా కావచ్చు బ్రహ్మాండంగాఅ భివృద్ధి చేశాం. అనేక సంక్షేమ కార్యక్రమాలతో అన్ని వృత్తుల వాళ్లనుఆ దుకుంటున్నాం.తె లంగాణ రాకముందు మన గతి ఎట్లుండే.. ఇప్పుడెట్లుంది. ఓటేసే ముందు ఏ ప్రభుత్వం ఏర్పడితే మంచిదో ఆలోచనచేయా లి. కామారెడ్డికి కేసీఆర్ ఒక్కడు రాడు.. కేసీఆర్ వెంబడి చాలా వస్తయి. కామారెడ్డిని బంగారు తునకలా తయారు చేసి మీకు అప్పగిస్తా.. అందుకు మీ సహకారం కావాలి. అని కేసీఆర్ అన్నారు.

### కాంగ్రెసోళ్లను బంగాళాఖాతంలో పడేయాలి

ధరణి రాకముందు రైతుల భూమి రిజిస్టర్ చేయాలంటే వీఆర్వో, గిర్దావరి, తాసీల్దార్, ఆర్డీవో, జాయింట్ కలెక్టర్, ఆయన మీద సెక్రటరీ, సీసీఎల్ఏ, రెవెన్యూ మంత్రి ఉండేటోళ్లు. ఇండ్ల ఎవరికి కోపం వచ్చినా.. కైలాసంలో ఆటల పెద్దపాము మింగినట్టే.. భూమి గోవిందా.. ఎల్లయ్య భూమి పుల్లయ్యకు.. పుల్లయ్య భూమి ఎల్లయ్యకు రాసి.. జుట్లు ముడేసి.. తాకట్లు పెట్టి.. ఆఫీసుల చుట్టు తింపి.. వేలు, లక్షలు గుంజింద్రు. రైతులను నాశనం పట్టిచ్చింద్రు. వీరి ఆగడాలకు చెక్ పెట్టేందుకే ధరణి పోర్టల్ తెచ్చినం. ప్రభుత్వం వద్ద ఉన్న అధికారాలను రైతుల బొటనవేలుకు అప్పగించినం. భూయాజమాన్యం మారాలంటే.. రైతు బొటనవేలుతోనే సాధ్యం. అలాంటి ధరణి తీసేస్తే.. రైతుబంధు, రైతు బీమా ఎట్ల వస్తది..? వడ్లు కొన్న పైసలు ఎట్ల వస్తయి.. పాత గిర్దావరిలు, వీఆర్వోలు వస్తరు. మళ్లా రైతుల పరిస్థితి మొదటికి వస్తది. ధరణిని తీసి బంగాళాఖాతంలో వేస్తామని అనేటోళ్లను బంగాళాఖాతంలో వేయాలి.



''రాహుల్‌గాంధీకి ఎద్దెరుకనా..? ఎవుసం ఎరుకనా..? ఏనాడైనా నాగలి పట్టిండా..? వచ్చిన తెలంగాణను విచ్ఛిన్నంచే యడానికి,తె లంగాణలో రాజకీయఅస్థి రతతే వాలనిఎవ డైతేఎమ్మె ల్యేలను కొనడానికి వచ్చి 50 లక్షల నగదుతో పట్టుబడ్డడో.. ఆ మహాత్ముడేకా మారెడ్డిల నామీద పోటీకొస్తడంట.. కామారెడ్డి ప్రజలు ఆలోచనచే యాలి. రైతు బంధు, రైతు బీమా, ధరణి, 24 గంటల కరెంటు వద్దు అనేటోళ్లు కావాల్నా.. ప్రజల్ని కడుపులో పెట్టుకునిచూ సేటోళ్లు కావాల్నా..?''



''కాంగ్రెస్‌పా ర్టీతె లంగాణకోసం ఏం చేసింది.? ఉన్నతె లంగాణనుఊ డగొట్టి 58 ఏండ్లు గోసపెట్టింది. వందలాది మంది విద్యార్థుల చావులకు, కరువు కాటకాలు,రై తులఆ త్మహత్యలకుకా రణం కాంగ్రెస్ పార్టీ కాదా..? వారి పాలనలో ప్రాజెక్టులు కట్టింద్రా..? నీళ్లు ఇచ్చింద్రా..? ఉద్యోగాలు ఇచ్చింద్రా..? కరెంటు ఇచ్చింద్రా..? ఆ పార్టీకి ప్రజల ఓట్లు కావాలే. కానీ ప్రజల బాగోగులుప ట్టవు. అందుకే గుడ్డిగా ఓటెయ్యొద్దని కోరుతున్నా. ఆలోచించి ప్రజల బాగు కోరే పార్టీకి ఓటేస్తే వచ్చే ఐదేళ్లుమే లుజ రుగుతది.'' అని సీఎం కేసీఆర్ అన్నారు.

